


అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య [redacted]




మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | ఆదివారం 20, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 246 | పేజీలు : 8 , వెల.2.00




## హెచ్-1బీ వీసాపై ట్రంప్ కీలక నిర్ణయం..

హెచ్-1బీ వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాకు సంబంధించిన లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో తీసుకొచ్చిన ఈ నిబంధన ఈ నెలలో ముగియాల్సి ఉంది. తాజాగా దీనిని 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించారు,. విదేశీ ఉద్యోగులను హెచ్-1బీ కేటగిరీ కింద అమెరికాలోకి తీసుకురావాలంటే వారి పిటిషన్‌తో పాటు లక్ష డాలర్ల చెల్లింపు అవసరమయ్యేలా ట్రంప్ 2025 సెప్టెంబర్‌లో నిబంధన తీసుకొచ్చారు. ఏడాది పాటు ఈ నిబంధన అమల్లో ఉంటుందని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిబంధనను మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత అవుట్ సోర్సింగ్ ఇస్తున్న కంపెనీల హెచ్-1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని అమెరికా ప్రభుత్వం పేర్కొంది



# ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు..

2లో



### 'పీఎం సూర్యఘర్' పథకం విజయవంతం
### 50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు
### ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు
### అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే
### ప్రధాని నరేంద్ర మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ, వాతావరణ సదస్సు ప్రారంభమైంది. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ డైనమిక్స్' పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ శనివారం విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సదస్సును జాతీయ హరిత న్యాయస్థానం (ఎన్‌జీటీ) సెప్టెంబర్ 19, 20 తేదీల్లో నిర్వహిస్తోంది. ఈ అంతర్జాతీయ సదస్సులో భారత్‌తో పాటు 17 దేశాలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు పాల్గొంటున్నారు

## రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు: బండి సంజయ్




సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు.




## బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై అనర్హత వేటు: కిషన్ రెడ్డి

పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఆరోపించారు.

## 'నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం'..




జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది.



## ఎర్రవల్లిలో మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతున్న భూముల రీ-సర్వే

వార్త 2లో




## హాఫీజ్‌పేట్ ఘటన.. హోంగార్డ్ ఆనంద్‌పై వేటు

## కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్




మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.

# ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు..





ప్రధాని నరేంద్ర మోదీ

'పీఎం సూర్యఘర్' పథకం విజయవంతం

50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు

ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు

అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే

**ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ, వాతావరణ సదస్సు ప్రారంభమైంది. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ డైనమిక్స్' పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ శనివారం విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సదస్సును జాతీయ హరిత న్యాయస్థానం (ఎన్‌జీటీ) సెప్టెంబర్ 19, 20 తేదీల్లో నిర్వహిస్తోంది. ఈ అంతర్జాతీయ సదస్సులో భారత్‌తో పాటు 17 దేశాలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. 'పీఎం సూర్యఘర్' పథకం విజయవంతమైందని, 50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటయ్యాయని అన్నారు. ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు అందిస్తోందన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే ఉందని పేర్కొన్నారు. ఇక, భారత్‌లో ఈవీ విప్లవం రావాల్సి ఉందని అన్నారు. కర్బన ఉద్గారాల విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను అనవసరంగా నిందిస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల తలసరి కర్బన ఉద్గారాలు భారత్‌తో పోలిస్తే ఆరు రెట్లు ఎక్కువగా ఉన్నాయని మోదీ చెప్పారు . ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న పర్యావరణ, వాతావరణ సవాళ్లపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు . పర్యావరణ విధానాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో ఉన్న లోపాలను గుర్తించడంతో పాటు వివిధ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఉత్తమ పద్ధతులపై అనుభవాలను పంచుకోనున్నారు. వాతావరణ న్యాయం, జీవవైవిధ్యం, పర్యావరణ చట్టాలు, పునరుత్పాదక ఇంధనం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిపాలన వంటి అంశాలపై సదస్సులో సాంకేతిక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## హెచ్-1బీ వీసాపై ట్రంప్ కీలక నిర్ణయం..

### మరో ఏడాది పాటు లక్ష డాలర్ల ఫీజు..

**ఇంటర్నెట్ డెస్క్:**

హెచ్-1బీ వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాకు సంబంధించిన లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో తీసుకొచ్చిన ఈ నిబంధన ఈ నెలలో ముగియాల్సి ఉంది. తాజాగా దీనిని 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించారు,. విదేశీ ఉద్యోగులను హెచ్-1బీ కేటగిరీ కింద అమెరికాలోకి తీసుకురావాలంటే వారి పిటిషన్‌తో పాటు లక్ష డాలర్ల చెల్లింపు అవసరమయ్యేలా ట్రంప్ 2025 సెప్టెంబర్‌లో నిబంధన తీసుకొచ్చారు. ఏడాది పాటు ఈ నిబంధన అమల్లో ఉంటుందని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిబంధనను మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత అవుట్ సోర్సింగ్ ఇస్తున్న కంపెనీల హెచ్-1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని అమెరికా ప్రభుత్వం పేర్కొంది,హెచ్-1బీ కార్యక్రమంలో కొన్ని సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయని ట్రంప్ వర్గం ఎప్పట్నుంచో ఆరోపిస్తోంది. అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను నియమించుకుంటూ చాలా సంస్థలు ఈ వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపణలు చేస్తోంది. దీంతోనే ఈ నిబంధనను ట్రంప్ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది. హెచ్-1బీ వీసాలపై భారతీయ సాంకేతిక నిపుణులు పెద్ద సంఖ్యలో ఆధారపడ్డారు (ఎ-1దీ జఅయి ×అఎఖు). ముఖ్యంగా ఐటీ, సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో అమెరికాలో ఉద్యోగాల కోసం ఈ వీసా కీలకంగా ఉంది. ఈ లక్ష డాలర్ల ఫీజు నిబంధన భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనుంది. కాగా, అమెరికాలో ఇప్పటికే ఉన్న హెచ్-1బీ ఉద్యోగుల రెన్యువల్స్‌కు ఈ లక్ష డాలర్ల చెల్లింపు వర్తించదు.

## రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు: బండి సంజయ్

**హైదరాబాద్,**

సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు. ముందు కేసీఆర్ కుటుంబంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలని కేంద్ర మంత్రి అన్నారు. పొత్తూర్ లాజిస్టిక్ పార్క్ నడుపుతోంది కేటీఆర్ అని.. కొంతమందితో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు నడుపుతున్నారని తెలిపారు. ఖానాపూర్‌లో టికెట్ మార్చడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్ర అడ్వాకేట్లు అన్న కేటీఆర్.. ఇప్పుడు వాళ్లతోనే ఎందుకు గడుపుతున్నారని నిలదీశారు. ఈరోజు రోజ్‌గార్ మేళా ద్వారా రెండు వందల మందికిపైగా ఉద్యోగ పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో నిరుపేద బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యం అవుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆ ఎన్నికలో బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

## 'నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం'..

### కాంగ్రెస్ ఎంపీల సంచలన కామెంట్స్

**రంగారెడ్డి,**

జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే జన్వాడ ఫాంహౌస్‌కు వచ్చామని తెలిపారు. ఫాంహౌస్‌ను నాలాపై కట్టారని.. దీని నిర్మాణానికి అనుమతులు లేవన్నారు. ఫాంహౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని మల్లు రవి అన్నారు.

**ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టారు: చామల**

ఫాంహౌస్ దగ్గరకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు. అసలు ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ ఎగరవేస్తే రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టారని మండిపడ్డారు. కేటీఆర్ స్నేహితుడే ప్రదీప్‌రెడ్డి అని.. ఆయనకు ఫాంహౌస్ భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్‌లో అద్దెకు ఉంటున్నారని ప్రదీప్ చెప్పారని తెలిపారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని ఆరోపణలు గుప్పించారు. సత్యం రామలింగరాజు భూముల్లో ఫాంహౌస్ నిర్మించారని తెలిపారు. కేటీఆర్ సతీమణి శైలిమ పేరుతో ఇక్కడ భూమి ఉందన్నారు. కేటీఆర్ అత్త పేరుపై కూడా భూములు ఉన్నాయని చెప్పారు. ఈ భూమలన్నీ శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

**ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత**

జన్వాడ ఫాంహౌస్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫాంహౌస్ భూములను పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతల బృందాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని పక్కకు నెట్టేశారు. ఈ క్రమంలో హైటెన్షన్ నెలకొంది.

## ఎర్రవల్లిలో మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతున్న భూముల రీ-సర్వే

**సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి పరిధిలో సర్వే నంబర్ 325 భూముల రీ-సర్వే మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ, సర్వే అధికారులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పాండవుల చెరువు, గుట్ట ప్రాంతాలు, కాలువల హద్దులను క్షేత్రస్థాయిలో శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తిస్తున్నారు. మరోవైపు శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమి విలీనంపై గ్రామస్థులు స్పందిస్తూ పాత రికార్డుల ప్రకారం న్యాయం చేయాలని కోరుతున్నారు. సర్వే నివేదిక ఆధారంగా రైతులకు త్వరలో నోటీసులు జారీ కానున్నాయి.

## కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్

**ఢిల్లీ,**

మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ (మీఖుప్రవంష్ర ఖబఝితీ +శీబఎ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.

**ఆ భూములు కేసీఆర్ కుటంబానికి ఎలా వచ్చాయి..**

ఇన్ని వందల ఎకరాల భూములు కేసీఆర్ కుటంబానికి ఎలా వచ్చాయని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆ భూములు వారివి అయితే పేపర్లు చూపించాలని సవాల్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు, దళితులకు సొంతింటి కల నెరవేర్చడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 22ఏ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని తెలిపారు. 22ఏ పై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల నేతలు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం విచారణపై సీబీఐకి లేఖ రాశామని, విచారణ ఎందుకు చేయడం లేదో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చెప్పాలని సవాల్ చేశారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ డీసీసీలు, కార్పొరేషన్, పదవులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

**మహాగణపతికి మహేశ్ గౌడ్ ప్రత్యేక పూజలు..**

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజ కార్యక్రమంలో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక పూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండాలని భగవంతుడిని ప్రార్థించానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

**హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కి కనువిప్పు..**

కేసీఆర్ చేసిన దారుణాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 'హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కి కనువిప్పు. దానం నాగేందర్ తీర్పు మాకు చెంపపెట్టు అంటున్నారని, కానీ బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఇది చెంపపెట్టు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రారెడ్డిని గులాబీ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారు.హై కోర్టు తీర్పు ఇచ్చింది.. అదే మా వాళు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు జడ్జిమెంట్ ఉండి ఉంటే వేరే విధంగా ఉండేది. తప్పుడు సంస్కృతిని తీసుకొచ్చింది బీఆర్ఎస్. మా ప్రభుత్వాన్ని కూలగొడతామని చెప్పారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంపపెట్టు. తలసాని, సబిత ఇంద్రారెడ్డి మంత్రులను చేశారు. ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు. వివిధ రాష్ట్రాల్లో బీజేపీ వేరే పార్టీల నేతలను చేర్చుకున్నారు. మా గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు. ప్రజాస్వామ్యాన్ని మోదీ, అమిత్ షా సర్వనాశనం చేశారు. మోదీ, అమిత్ షా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాకు మద్దతు ఇచ్చారు. 2014లో జరిగిన పార్టీ ఫిరాయింపు, 2023లో జరిగిన ఫిర్యాంపులకు వ్యత్యాసం ఉంది. ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉన్నాం.

## హఫీజ్‌పేట్ ఘటన.. హోంగార్డ్ ఆనంద్‌పై వేటు

**హైదరాబాద్,**

నగరంలోని హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్ వద్ద మహిళపై దాడి చేసిన ఘటనలో హోంగార్డ్‌పై వేటు పడింది. హోంగార్డ్ ఆనంద్‌ను సర్వీసు నుంచి డిస్మిస్ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వికారాబాద్‌కు చెందిన తెలంగాణ పోలీస్ హోంగార్డ్‌ను డిస్మిస్ చేస్తూ ఆ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే మహిళపై దాడి ఘటనలో ఆనంద్‌పై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకున్నారు.

**డీజీపీ సీరియస్..**

మరోవైపు ఈ ఘటనపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్ అయ్యారు. వెంటనే హోంగార్డ్ ఆనంద్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది ఏ స్థాయి వారైనా.. ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఇలాంటి ప్రవర్తనను క్షమించలేమన్నారు. ఇది శిక్షణ, ఆదేశాలకు విరుద్ధమని తెలిపారు. మహిళ పట్ల హోంగార్డ్ ప్రవర్తన ఖండించదగినదని డీజీపీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై అనర్హత వేటు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,**

పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా కొనసాగుతూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారని అన్నారు. బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూదందా పార్టీలేనని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. 'దోచుకోవాలి, దాచుకోవాలి.. పది తరాలకు సరిపోయెంత సంపాదించుకోవాలి. దోపిడీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. అనేక హామీలిచ్చి నెరవేర్చకపోగా ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఒకరపై ఒకరు పరస్పరం దోపిడీ ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. దోపిడీ చేసిన వారిని ఫాంహౌస్‌లకే పరిమితం చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు రాజకీయ అవినీతిపరులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికలకైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

అర్జున్ సమాచారం

# క్యూవీఎస్ఈ ఫేక్ యాప్లో పెట్టుబడుల పేరుతో రూ.13.25 లక్షల మోసం -- కేసు నమోదు

### అధిక లాభాల ఆశ చూపే ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఇన్స్పెక్టర్ కమలాకర్

జడ్చర్ల:అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 19.

జడ్చర్ల పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు "క్యూవీఎస్ఈ" అనే యాప్లో పెట్టుబడులు పెడితే డాలర్ల రూపంలో అధిక లాభాలు వస్తాయని నమ్మి మొత్తం సుమారు రూ.13.25 లక్షలు పెట్టుబడిగా పెట్టి మోసపోయిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఒక వ్యక్తి క్యూవీఎస్ఈ యాప్లో తాను పెట్టుబడి పెట్టి లాభాలు పొందుతున్నట్లు చూపిస్తూ పలువురిని నమ్మించినట్లు తెలిపారు. అతను పంపిన లింక్ ద్వారా బాధితులు యాప్ను ఇన్స్టాల్ చేసుకుని మొదట కొంత మొత్తాన్ని ఫోన్పే ద్వారా చెల్లించారు. అనంతరం యాప్లో తమ పెట్టుబడి డాలర్ల రూపంలో పెరుగుతున్నట్లు కనిపించడంతో దానిని నిజమైన లాభంగా భావించి మరింత డబ్బును పెట్టుబడిగా పెట్టారు. ఈ క్రమంలో సొంత డబ్బులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల నుంచి సేకరించిన మొత్తాలను ఫోన్పే, నగదు రూపంలో చెల్లించి మొత్తం రూ.13,25,000/- వరకు పెట్టుబడి పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే యాప్లో డబ్బు పెరుగుతున్నట్లు కనిపించినప్పటికీ, ఆ మొత్తాన్ని విత్డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో అనుమానం వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తిని సంప్రదించగా మరికొంత సమయం వేచి ఉండాలని చెప్పినట్లు తెలిపారు. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు 18-09-2026న జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు.




#### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ.. తక్కువ సమయంలో అధిక లాభాలు, డాలర్ల రూపంలో భారీ రాబడులు వస్తాయని చెప్పే ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్లు, ఆన్లైన్ స్కీమ్లను నమ్మవద్దని సూచించారు. యాప్లో పెట్టుబడి మొత్తం లేదా లాభం పెరుగుతున్నట్లు కనిపించడం మాత్రమే అది నిజమైన పెట్టుబడి అని నిర్ధారించడానికి ఆధారం కాదని తెలిపారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ, యాప్ చట్టబద్ధత, విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని, తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద యాప్లను ఇన్స్టాల్ చేయవద్దని సూచించారు. , బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్వర్డ్లు ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.

# ఒక్క చుక్క రక్తం.. ఒక ప్రాణానికి జీవనాధారం.

## -రక్తదానంపై అవగాహన కల్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 19. (స్టాఫ్ రిపోర్టర్)
మంచిర్యాల జిల్లా.



మంచిర్యాలజిల్లా:ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో భాగంగా శనివారం రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, అత్యవసర చికిత్స పొందుతున్న రోగులకు రక్తం అవసరం ఎక్కువగా ఉంటుందని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. జిల్లాలో సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు రక్తదానంపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబరు 1వ తేదీన జిల్లాలోని పలు ప్రాంతాల్లో రక్తదాన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. "మానవత్వం చాటుదాం.. ఒక్క చుక్క రక్తం దానం చేసి ప్రాణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో ప్రజల్లో రక్తదాన ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు రక్తదానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రమ్య, డాక్టర్ అమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, రషీద్, అల్లాడి శ్రీనివాస్, నాందేవ్, పుట్ట సత్తయ్య, వెంకటేశ్వర్లు, భారతీయ రెడ్క్రాస్ సంస్థ ప్రతినిధి శ్రీ మహేందర్, వారి సిబ్బంది, తలసీమియా సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, వారి సిబ్బంది, వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఐసీటీసీ సిబ్బంది, దిశా సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్



జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 19::

జగిత్యాలలో ఆటోలో శుక్రవారం ప్రయాణిస్తున్న మహిళ తన పర్సును మర్చిపోయారు. అందులో అర తులం బంగారం, రూ.1,000 నగదు, ముఖ్యమైన కార్డులు ఉన్నాయి. పర్సును గుర్తించిన చల్ గల్ చెందిన ఆటో డ్రైవర్ పడాల సురేష్ జగిత్యాల టౌన్ పోలీస్స్టేషన్కు తీసుకువెళ్లి ఇన్స్పెక్టర్ కరుణాకర్కు అప్పగించారు. సిబ్బంది వివరాలు పరిశీలించి పర్సును బాధిత మహిళకు అందజేశారు. సురేష్ నిజాయితీని ఇన్స్పెక్టర్ అభినందించారు.

# గుంజపడిగ స్మార్ట్ రేషన్ కార్డుల సందడి.

## అర్హులైన కుటుంబాలకు కార్డులు అందజేసిన రెవెన్యూ అధికారులు.

మంథని:గుంజపడగ అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 19



మండల పరిధిలోని గుంజ పడిగా గ్రామంలో ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ ఎలక లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకునేలా స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్డుల పంపిణీతో గ్రామంలోని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉదరి కవిత, దేవాల్ల లక్ష్మి, బోగే రాజేశ్వరి, బోగే సంపత్, దేవరకొండ పోషం, సింగిల్ విండో డైరెక్టర్ దేవాల్ల విజయ్ కుమార్, గ్రామ జీపీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఎమ్మార్పీఎస్ కొత్తపేట గ్రామ కమిటీ ఎన్నిక

జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్19:



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వీ.హా,మీహా మండల ఇన్చార్జి కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, మండల అధ్యక్షులు గొనె ప్రభాకర్ మాదిగ గారి వారి ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఎన్నికైన కొత్తపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చొప్పదండి చంద్రశేఖర్ , అధికార ప్రతినిధి చొప్పదండి నవీన్, ఉపాధ్యక్షులు చొప్పదండి రమేష్, ప్రధాన కార్యదర్శి చొప్పదండి రాజారావ్, కోశాధికారి చొప్పదండి శ్రీనివాస్ , కమిటీ అధ్యక్షులు చొప్పదండి చంద్రశేఖర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేపడుతున్నటువంటి కార్యక్రమంలో ముందుండి ఏ కార్యక్రమం చేపట్టిన ముందుండి నడిపిస్తూ ప్రతి ఒక్క కార్యక్రమంలో పాలుపంచుకుంటూ విజయవంతం చేస్తానని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కొండుకూరి ప్రశాంత్ మాదిగ, పాల్గొన్నారు.

# అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ఎంపీకి వినతిపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్.

మంచిర్యాల, సెప్టెంబర్ 18: అర్జున్ సమాచారం ప్రతినిధి.




మంచిర్యాల పట్టణంలో రోడ్ల పక్కన నిలబడి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అడ్డా కార్మికులకు శాశ్వత ప్రత్యేక స్థలం కేటాయించి, షెడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని హింద్ మజ్దూర్ సభ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ గారికి ఎమీా జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలో వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు ప్రతిరోజూ ఓవర్ బ్రిడ్జి ఏరియా, ముక్రం చౌరస్తా తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిలబడి పనుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో ఎండ, వర్షం, ట్రాఫిక్ మధ్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రద్దీ ప్రాంతాల్లో నిలబడటం వల్ల కార్మికుల భద్రతకు కూడా ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. అదే సమయంలో ప్రజలు, వాహనదారులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. అడ్డా కార్మికులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణంలో ఉపాధి కోసం వేచి ఉండే అవకాశం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని నరెడ్ల శ్రీనివాస్ అన్నారుఅడ్డా కార్మికుల కోసం శాశ్వత స్థలం కేటాయించడంతో పాటు అక్కడ ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించే షెడ్లు, స్వచ్ఛమైన తాగునీరు, మహిళా--పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, బెంచీలు, ఫ్యాన్లు వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కార్మికుల భద్రతకు, ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అడ్డా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, అడ్డా కార్మికులను ఈ-శ్రమ, కార్మిక సంక్షేమ బోర్డులు, కేంద్ర ప్రభుత్వ అసంఘటిత కార్మిక సంక్షేమ పథకాలతో అనుసంధానం చేసేందుకు ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖలు, జిల్లా యంత్రాంగం, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమీా తరఫున కోరారు. "అడ్డా కార్మికులకు కేవలం స్థలం కాదు---గౌరవంగా నిలబడి ఉపాధి పొందే హక్కు కల్పించాలి" అనే లక్ష్యంతో ఎమీా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని నరెడ్ల శ్రీనివాస్ తెలిపారుఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ హెచ్ఎంఎస్ మంచిర్యాల సిటీ అధ్యక్షులు ఎండి హుస్సేన్ హెచ్ఎంఎస్ జిల్లా కార్యదర్శి తగురం శ్రీనివాస్. హెచ్ ఎం ఎస్ నాయకులు పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 19::

వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చింత చెరువు వద్ద చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు, విద్యుత్, తాగునీరు, నిమజ్జన ప్రదేశంలో మౌలిక వసతులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి చైర్పర్సన్ అధికారులు, కలెక్టర్ మరియు ఎస్పీకి వివరించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్లు బొల్లారపు స్వప్న గిరిధర్, బదుగు పద్మ రాజేందర్, జుంబర్తి గంగాలక్ష్మి రాజ్ కుమార్, సీఐ కరుణాకర్, ఫైర్, విద్యుత్, మత్స్య, ఆర్అండ్బీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నస్పూర్ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద 5వ రోజు మహా అన్న దానం

మంచిర్యాల: అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 19,. ఈ రోజు టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద శ్రీమతి శ్రీ ముసుకుల రజిత కుమార స్వామి . శ్రీమతి శ్రీ జోగుల శ్రీదేవి ప్రభాకర్ పుణ్య దంపతులలి గార్లచే 5వ రోజు మహా అన్న దానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు లిశ్రీ గడియారం శ్రీహరి.గారు మాట్లాడుతూ 6 టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద 5వ రోజు మహా అన్నదానం చేసిన శ్రీమతి శ్రీ ముసుకుల రజిత కుమార స్వామి మరియు శ్రీమతి శ్రీ జోగుల శ్రీదేవి ప్రభాకర్ గార్ల పుణ్య దంపతులకు శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలపడం జరిగినది. మరియు టీఎన్జీవో హౌసింగ్ కాలనీ శ్రీ సిద్ధి వినాయక మండలి లో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు మధ్యాహ్నం మహా అన్నదానం మరియు సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగినది. తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి గారి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేసిన శ్రీమతి శ్రీ ముసుకుల రజిత కుమార స్వామి మరియు శ్రీమతి శ్రీ జోగుల శ్రీదేవి ప్రభాకర్ గార్ల పుణ్య దంపతులకు ఘనంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ తరపున సన్మానం చేయడం జరిగినది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్ష ,కార్యదర్శులు గుండేటి యోగేశ్వర్ గారు . కస్తూరి నాగేశ్వర్ గారు టి ఎన్ జి ఓ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీ హబీబ్ హుస్సేన్ గారు ఉపాధ్యక్షులు సైశీడ్ల మొండయ్య గారు టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంత రావు గారు పొన్న మల్లయ్య గారు శ్రీపతి బాపురావు గారు బొడ్డు శ్రావణ్ కుమార్ గారు భూముల రామ్మోహన్ గారు తిరుపతి రెడ్డి గారు సునీత గారు ఎన్. సత్యనారాయణ గారు టి.తిరుపతి గారు రాంకుమార్ గారు ప్రసాద్ గారు ఉషన్నగారు టీఎన్జీవో కాలనీనాయకులు,మహిళలు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# కళ్యాణిఖని ఓసీ వద్ద ప్రభావిత గ్రామస్తుల ఆందోళన

## - బ్లాస్టింగ్‌తో ఇళ్లకు పగుళ్లు.. దుమ్ము, ధూళితో అవస్థలు

**అర్జున్ సమాచారం సెప్టెంబర్ 19 బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి**

– రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక

మంచిర్యాల జిల్లా కాసిపేట, కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ గని బ్లాస్టింగ్ తమ జీవితాలను ఛిద్రం చేస్తోందంటూ కాసిపేట మండలం సోమగూడెం(కే) గ్రామస్తులు శుక్రవారం ఆందోళనకు దిగారు. భారీ సంఖ్యలో గ్రామస్తులు ఓసీ వద్దకు చేరుకుని గని పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులతో వాగ్వాదానికి దిగుతూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు కేవలం 200 మీటర్ల సమీపంలోనే ఓపెన్‌కాస్ట్ ఏర్పాటు చేసి నిత్యం భారీగా బ్లాస్టింగ్ చేస్తుండటంతో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడి దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్లు పూర్తిగా దెబ్బతిని నివాసయోగ్యం కాకుండా మారాయని తెలిపారు. బ్లాస్టింగ్ తీవ్రతకు గోడలు కూలిపోతుండగా.. మరోవైపు ఓసీ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళితో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. కాలుష్యం కారణంగా



ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. బ్లాస్టింగ్ తీవ్రతను వెంటనే తగ్గించాలని, ఇళ్లకు జరిగిన నష్టాన్ని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేని పక్షంలో గ్రామాన్ని పూర్తిస్థాయి ముంపు గ్రామంగా ప్రకటించి, నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో సమస్యలపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న సింగరేణి అధికారులు, పోలీసులు ఆందోళన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఓసీ పీవో రాంబాబు ఆందోళన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామాలను సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు స్వయంగా గ్రామాలను సందర్శించి బ్లాస్టింగ్ వల్ల ఇళ్లకు జరుగుతున్న నష్టం, దుమ్ము––ధూళి సమస్యలను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆందోళనలో మాజీ సర్పంచ్, ఏఐబీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు సపాట్ శంకర్, ఉప సర్పంచ్ మల్యాల స్రవంతి, వార్డు సభ్యులు తోడేటి ప్రశాంత్, ఇస్లావత్ తిరుపతి, భూక్య పద్మ, చావన్ సురేష్, బూడద రమేష్, చిన్నతో పాటు గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సంపాదకీయం...

# ఉమ్మడి పౌరస్మృతిపై బిజెపి ఉబలాటం

యూనిఫారం సివిల్ కోడ్ (యుసిసి) అంటే ఉమ్మడి పౌరస్మృతి. దీని ముఖ్య ఉద్దేశం 'అందరికీ ఒకే పౌరచట్టం'. ఇది రాజ్యాంగ నిర్మాతలు భవిష్యత్ తరాల ముందు ఉంచిన ఒక ఆదర్శ లక్షం. దేశం లోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు, ఆచారాలు, సంప్రదాయాలను సమన్వయం చేసి వారందరూ స్వచ్ఛందంగా ఒకే విధమైన చట్టాన్ని అంగీకరించేలా చేయడం చాలా పెద్ద ప్రయత్నమే కాకుండా కష్ట సాధ్యమని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలకు ముందే తెలుసు. ఈ విషయంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతవరకు సుసాధ్యం చేయగలుగుతుందో గమనించాల్సిందే. యుసిసిని కేవలం యాంత్రికంగా అమలు చేయడం కాకుండా, రాజ్యాంగ రక్షణలో ప్రతివ్యక్తికి న్యాయం జరిగేలా, సమాజం లోని ప్రతి వర్గాన్ని ఉత్తమమైన పౌర చట్టాల స్థాయికి తీసుకెళ్ల గలగాలి. మైనారిటీలను ఇతరులుగా లేదా పరాయి వారిగా భావించే పరిస్థితి రాకుండా అందరికీ వర్తించే ఉమ్మడి పౌర చట్టాన్ని అమలు లోకి తీసుకు రావాలి. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆసక్తిగా ఉంటే వివిధ వర్గాల ప్రజలు, మత పెద్దలు, పౌర సమాజ ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులతో విస్తృతంగా చర్చలు జరపాలి. తన లక్షాలు, ఉద్దేశాల విషయంలో పారదర్శకంగా ఉండాలి. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయానికి వచ్చేలా చేయగలిగితే బిజెపి దేశానికి ఒక మంచి సేవ చేసినట్టు అవుతుంది. అలా కాకుండా రాజకీయ కోణంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలన్న తాపత్రయంతో ఎన్నికల ప్రచార నినాదంగా యుసిసిని వాడుకోరాదు. తెలుగు రాష్ట్రాలకు ఎల్‌నినో ముప్పు కానీ ఇప్పటివరకు ఎన్‌డిఎ ప్రభుత్వ చర్యలు గమనిస్తుంటే 2029 పార్లమెంట్ ఎన్నికలకు యుసిసి ప్రధాన ప్రచార అస్త్రంగా వినియోగించుకోనున్నట్టు బయటపడుతోంది. అయితే జాతీయ స్థాయిలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. పార్లమెంట్‌లో ఎన్‌డిఎకు ఉన్న సంఖ్యాబలం దృష్టా ఆ రాజ్యాంగ సవరణ చేపట్టడం సాధ్యం కాదు. అందుకనే తమ ప్రభుత్వ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లోనే విడతల వారీగా ఈ కోడ్‌ను అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం.ఇప్పుడు దేశ వ్యాప్త చర్చకు తెరతీసినట్టయింది. సివిల్ కోడ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నది బిజెపి దీర్ఘకాలిక లక్షాల్లో ఒకటి. బిజెపి ఆవిర్భవించిన నాటి నుంచి యుసిసి అమలు విషయంలో తన విధానాన్ని స్పష్టంగా ప్రకటిస్తూ వచ్చింది. అయితే ఈ కోడ్ ఎలా ఉండాలి? దీని పూర్తి వివరాలు ఏమిటి? తదితర విషయాలను ఇప్పటివరకు బిజెపి వెల్లడించకపోవడం గమనించాల్సిన విషయం. తన కనుసన్నల్లో నడుస్తున్న 21 రాష్ట్రాల్లో యుసిసిని అమలు చేయడానికి బిజెపి సిద్ధమవుతున్నా దీని మిత్రపక్షాల నుంచి వ్యతిరేకత కనిపిస్తోంది. బీహార్ లోని నితీశ్ కుమార్ సారథ్యం లోని జనతాదళ్ (యునైటెడ్), యుసిసి భావనకు మద్దతు ఇచ్చినప్పటికీ, అమలుకు మాత్రం అంగీకరించడం లేదు. మరో మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం కూడా యుసిసి ఆలోచనకు కట్టుబడి ఉన్నామని చెబుతూ దీనిపై మరింత చర్చ జరగాలని కోరుతోంది. ఈ రెండు మిత్రపక్షాల మద్దతు వల్లనే కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మనుగడ సాగిస్తోంది. అందువల్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన సూచనకు ఇవి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే మద్దతు ఇస్తాయని అనుకోవడం అంత సులభం కాదు. యుసిసి ప్రధాన లక్షం 'సమానత్వం'. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కు.

# బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మంచిర్యాల డీసీపీ

**సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ నమోదు, స్టేషన్ నిర్వహణ, రికార్డులు,పెండింగ్ కేసులపై సమీక్ష**

**అర్జున్ సమాచారం సెప్టెంబర్ 19 బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి**

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు,పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిస్థితులను పరిశీలించారు.కేసులకు సంబంధించిన వివరాలను సీసీటీఎన్ఎస్‌లో సకాలంలో నమోదు చేయాలని,కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలని సీఐకి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక,నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,పెండింగ్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణ,రోడ్డు భద్రత,ప్రజలతో సత్సంబంధాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.




అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# ఆసియా గేమ్స్‌లో టీమ్ఇండియాకు విప్రజ్ నిగమ్ ఎంపిక

ఒక ఆటగాడి గాయం కారణంగా ఇంకో ఆటగాడికి జట్టులో చోటు దక్కడం ఏ ఆటలోనైనా మామూలుగా జరిగేదే. తాజాగా టీమ్ఇండియా జాతీయ జట్టులోనూ అదే జరిగింది. అయితే ఈసారి జట్టులో చోటు దక్కించుకోనున్న ప్లేయర్?కు మాత్రం ఇది అరంగేట్రం కానుండడం విశేషం. గతేడాది ఐపీఎల్?లో టోర్నమెంట్?లో రాణించిన 22ఏళ్ల దిల్లీ క్యాపిటల్స్ బౌలర్?కు ఆసియా గేమ్స్?లో ఆడే అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో ఆసియా గేమ్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ్ఇండియాకు రీసెంట్?గా ఎదురుదెబ్బ తగిలింది. దిల్లీ వేదికగా ఇటీవల అఫ్గానిస్థాన్?తో జరిగిన తొలి టీ20 మ్యాచ్?లో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 'సైడ్ స్ట్రెయిన్' (పక్కటెముకల వద్ద కండరాల గాయం)కు గురయ్యాడు. దీంతో అతడు ఈ సిరీస్?లో మిగిలిన మ్యాచ్?లకు దూరమయ్యాడు. అయితే ఈ సిరీస్?తోపాటు వరుణ్ ఆసియా గేమ్స్? నుంచి కూడా దూరమయ్యాడు. దీంతో సెలక్టర్లు అతడి రిప్లేస్?మెంట్?గా ఐపీఎల్ స్టార్, స్పిన్ ఆల్?రౌండర్ విప్రజ్ నిగమ్?ను ఎంపిక చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ తమ రిపోర్ట్?లో పేర్కొంది. "గాయం కారణంగా వరుణ్ కొద్దిరోజులు అందుబాటులో ఉండడు. అతడు గాయం నుంచి కోలుకోవాల్సి ఉంది. దీంతో అతడు ఈ పోటీలకు దూరమయ్యాడు. అయితే అతడి రిప్లేస్?మెంట్ కోసం సెలక్టర్ల జాబితాలో విప్రాజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ ఇద్దరి పేర్లు ఉన్నాయి. అయితే లెగ్ స్పిన్నర్? కమ్ ఆల్?రౌండ్ విప్రజ్? నిగమ్? వైపే సెలక్టర్లు మొగ్గు చూపించారు. రాబోయే ఆసియా గేమ్స్?లో వరుణ్ స్థానాన్ని విప్రజ్ నిగమ్ భర్తీ చేయనున్నాడు" అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు పీటీఐ పేర్కొంది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్?తోపాటు బ్యాటింగ్?లోనూ మెరుపులు మెరిపించగలడు. 2025లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అతడు ఆకట్టుకున్నాడు. ఈ టోర్నీలో తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని కూడా ప్రదర్శించాడు. టీ20ల్లో స్ట్రైక్ రేట్ 176గా ఉండడం విశేషం. విప్రాజ్ బంతితో రాణించడమే కాకుండా, లోయార్డర్‌లో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం అతడికి ఉంది. కాగా, అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 35 ఏళ్ల వరుణ్ చక్రవర్తి గాయపడ్డాడు. మ్యాచ్ తర్వాత అతను అసౌకర్యంగా ఉన్నట్లు తెలిపాడు. ఆ తర్వాత అతడికి ఎమ్?ఆర్?ఐ స్కాన్ చేయించగా, పక్కటెముకల్లో గాయం ఉన్నట్లు తేలింది. దీంతో అతడిని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు పంపించారు. అక్కడ కొన్ని రోజులు రిహబిలిటేషన్ చేయనున్నాడు. ఇటీవలే హ్యామ్‌స్ట్రింగ్ సమస్య నుంచి కోలుకుని జాతీయ జట్టులోకి తిరిగి వచ్చిన వరుణ్ మళ్లీ తొలి మ్యాచ్?లోనే గాయపడడం అతడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

# ఇంగ్లాండ్ గడ్డపై పాక్‌కు ఘోర పరాభవం..

## మూడో టెస్టులోనూ పాకిస్థాన్‌కు ఓటమి

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసి పాకిస్థాన్‌కు ఘోర పరాభవాన్ని మిగిల్చింది. కెప్టెన్‌గా జో రూట్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత తొలి సిరీస్‌నే క్లీన్ స్వీప్ చేయడం గమనార్హం. తొలి రెండు టెస్టులతో పోలిస్తే.. మూడో టెస్టులో పాక్ కాస్త పోరాడినా ఓటమిని మాత్రం తప్పించుకోలేకపోయింది. దీంతో నాలుగు రోజుల్లోనే టెస్ట్ మ్యాచ్ ముగిసింది. 130 పరుగుల స్వల్ప లక్ష్యంతో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు పాకిస్థాన్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ షాక్ ఇచ్చాడు. తొలి బంతికే డకెట్‌ను డకౌట్‌గా వెనక్కి పంపిన అబ్బాస్, అదే ఓవర్లో ఎమిలియో గేని కూడా పెవిలియన్ చేర్చాడు. కేవలం 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్‌పై పాక్ పైచేయి సాధించినట్లు కనిపించింది. అబ్బాస్ తన కట్టుదిట్టమైన స్పెల్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.అయితే కెప్టెన్ జో రూట్, జోర్డాన్ కాక్స్ కలిసి ఇంగ్లాండ్‌ను ఆదుకున్నారు. పాకిస్థాన్ బౌలర్ల దాడిని తట్టుకుంటూ నెమ్మదిగా స్కోరు బోర్డును ముందుకు నడిపారు. ఈ క్రమంలో పాకిస్థాన్ చేసిన పొరపాట్లు రూట్‌కు బాగా కలిసివచ్చాయి. మహమ్మద్ అలీ బౌలింగ్‌లో రూట్ బంతిని వికెట్లపైకి ఆడుకున్నప్పటికీ అది నో–బాల్ కావడంతో బ్రతికిపోయాడు. ఆ తర్వాత స్లిప్‌లో క్యాచ్ డ్రాప్ అవ్వడంతో లభించిన అవకాశాలను రూట్ పూర్తిగా సద్వినియోగం చేసుకుని అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించాడు. ఒత్తిడిని జయించిన జో రూట్, జోర్డాన్ కాక్స్ మూడో వికెట్‌కు 100కు పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాక్స్ కూడా తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకుని ఇంగ్లాండ్ విజయాన్ని ఖరారు చేశాడు. చివరికి 24.2 ఓవర్లలో 130/2 పరుగులు చేసిన ఇంగ్లాండ్ సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ ఓటమితో పాకిస్థాన్ ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు గల్లంతయ్యాయి.ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 133 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఇంగ్లాండ్ 453 పరుగులు చేసింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో పాక్ బ్యాటర్లు పోరాడారు. దీంతో ఈ సిరీస్‌లోనే తొలిసారి ఆ జట్టు స్కోరు 200 పరుగుల మార్కును దాటింది. చివరకు 449 పరుగులకు ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆలౌట్ అయింది. అనంతరం 130 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి.. సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసింది.




# భారత్‌లోనే జరగనున్న ఐపీఎల్ 2027 వేలం

గత కొన్ని ఏళ్లుగా విదేశాల్లో ఐపీఎల్ వేలాన్ని నిర్వహించే ట్రెండ్‌కు బీసీసీఐ బ్రేక్ వేసింది. మంగళవారం జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కీలక సమావేశంలో 2027 ఐపీఎల్ మినీ వేలాన్ని మన భారతదేశంలోనే నిర్వహించాలని నిర్ణయించారు! 2023లో కొచ్చిలో జరిగిన వేలం తర్వాత దుబాయ్, జెడ్డా, అబుదాబి వంటి విదేశీ నగరాల్లో వేలాలు జరిగాయి. అయితే, 2028లో నిర్వహించే మెగా వేలాన్ని మళ్లీ విదేశాల్లో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, ఈసారి మినీ వేలాన్ని మాత్రం స్వదేశంలోనే నిర్వహించనున్నారు. మినీ వేలం కోసం తమ యాజమాన్యం, విశ్లేషకుల బృందాలను విదేశాలకు తీసుకెళ్లడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫ్రాంచైజీలు బీసీసీఐకి విన్నవించాయి. గతేడాది అబుదాబి వేలం సందర్భంగానే టీమ్స్ ఈ అభ్యంతరాలను బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లాయి. ఫ్రాంచైజీల అభిప్రాయాలకు గౌరవమిస్తూ, వేలాన్ని భారతదేశంలోని ఏదో ఒక నగరంలో నిర్వహించాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించింది.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది మహిళలే

## త్వరలో ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

### మెట్రోతో మరో 50 బస్సులు అనుసంధానిస్తాం

### పీఎం ఈడ్రైవ్ కింద నగరానికి 2,200 బస్సులు

### తెలంగాణలో కొత్త ఈవీ పాలసీ తీసుకొచ్చాం

### రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,

గత ప్రభుత్వం హయాంలో ఆర్టీసీ మూసివేసే పరిస్థితి ఉండగా ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం సమాధానాలిచ్చారు. పీఎం ఈడ్రైవ్ కింద హైదరాబాద్ నగరానికి 2,200 బస్సులు రాబోతున్నాయని తెలిపారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల ఎన్నికల)కు గత ప్రభుత్వం రద్దు చేసిందన్న మంత్రి, త్వరలో ఎన్నికల తేదీపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కొత్త ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగరానికి 100 మినీ బస్సులు రాబోతున్నాయి. వాటిలో 50 పాతబస్తీకి, మరో 50 బస్సులు ఎంఎంటీఎస్, మెట్రోతో అనుసంధానిస్తాం. 347.47 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పొందగలిగారు. ఇది ఒక చరిత్ర అని తెలిపారు. ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత కొత్త బస్టాండ్లు నిర్మిస్తాం. వంద మినీ బస్సులు రాబోతున్నాయి. పాతబస్తీకి 50 కేటాయిస్తాం. మరో 50 బస్సులు ఎంఎంటీఎస్, మెట్రోతో అనుసంధానం చేస్తాం. బస్టాండ్ల అభివృద్ధికి ఆర్థికంగా ఎమ్మెల్యేలు సహకరించాలి. 347.47కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు. మహిళలు రూ.12,171 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ఆర్టీసీ స్థలం అందించాం. కార్మిక సంఘాల ఎన్నికలను గత ప్రభుత్వం రద్దు చేసింది. కార్మిక సంఘాల ఎన్నికలపై సంఘాల నేతలతో చర్చలు జరుగుతున్నాయి. కార్మిక సంఘాల ఎన్నికల తర్వాత ఆర్టీసీ వీలీన ప్రక్రియ ఉంటుంది. ఆర్టీసీ విలీనమైన ఏపీలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## మద్యం కుంభకోణం తీవ్ర ఆర్థిక నేరం

### సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు

### రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు సర్వోన్నత న్యాయస్థానంలో తీవ్ర విఘాతం ఎదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వారు దాఖలు చేసిన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నాయకత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ సందర్భంగా కేసు తీవ్రతను ప్రస్తావించిన సీజేఐ... ఇది తీవ్రమైన ఆర్థిక నేరమని వ్యాఖ్యానించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన ఆర్థిక అక్రమాల కేసుతో పాటు రాష్ట్ర పోలీసుల ప్రత్యేక విచారణ బృందాల (సిట్, సీఐడీ) దర్యాప్తు ఒకే సమయంలో సమాంతరంగా సాగడంలో తప్పులేదని కోర్టు తేల్చిచెప్పింది. నిందితులు ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారని న్యాయవాదులు తెలుపగా... ఈడీ కస్టడీ పూర్తయిన తక్షణమే సిట్ కస్టడీకి అప్పగించేలా ప్రొడక్షన్ వారెంట్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం... సిట్ విచారణ ప్రక్రియ ముగిసిన అనంతరం నిందితులు సంబంధిత కింది కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కేసుకు సంబంధించిన అంశాలు, మెరిట్స్ ఆధారంగా మాత్రమే ఆ బెయిల్ దరఖాస్తును కింది కోర్టు పరిశీలిస్తుందని స్పష్టం చేసింది.

## తెలంగాణలో కొత్తగా చేయూత పింఛన్లు

### ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరణ

హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు సమయంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు క్లారిటీ ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుల పరిశీలన సమయంలో మాత్రం కచ్చితంగా సమర్పించాలని సూచించారు. గీత కార్మికులకు అబ్కారీశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకున్నా ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు.ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువీకరణ పత్రం కావాలి.. దివ్యాంగులకు సదరం, యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ ఏడీ ధ్రువీకరణ పత్రం ఉండాలి. దరఖాస్తు సమయంలో ఈ ధ్రువీకరణ పత్రం లేకపోయినా పర్లేదని.. పరిశీలన సమయంలో మాత్రం సమర్పించాలని సూచించారు. గతంలో పింఛన్లు వచ్చి, ఆ తర్వాత ఆయా కారణాలతో ఆగిపోయిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. పరిశీలన సమయంలో మాత్రం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును కూడా పొడిగించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేయని చాలామంది ఉన్నారు.. వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 30 వరకు మొత్తం 4.34 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా 2.64 లక్షల మంది వితంతువుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో మరో 50వేలకుపైగా దరఖాస్తులు వస్తాయని అచంనా వేస్తున్నారు,

## సోషల్ మీడియా పోస్టులతో మాకు సంబంధం లేదు

### సోషల్ మీడియా వేదికలపై కొండా సురేఖ ఆగ్రహం

హైదరాబాద్, తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు.

## భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర.. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,



భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా నిలుస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. వారి నాయకత్వ పటిమను మరింత బలోపేతం చేసేందుకు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలో మహిళలు ఎప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రూపకల్పన నుంచి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం వరకు వారి పాత్ర ఎంతో విశిష్టమైనది" అని కొనియాడారు. దేశం సంస్థాగత నిర్మాణం, ఆధ్యాత్మిక, మత, సాంస్కృతిక సంప్రదాయాలలో మహిళల సహకారం, గౌరవం, నాయకత్వం ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కేవలం మార్పునకు సంకేతంగా నిలవడమే కాకుండా, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధిస్తూ, తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఓం బిర్లా అన్నారు. వారిలో ఉన్న సహజసిద్ధమైన నాయకత్వ లక్షణాలను గుర్తించి, వాటికి మరింత పదును పెట్టేందుకు తగిన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. "మహిళలకు సాధికారత కల్పించడం, వారి కోసం ఇలాంటి సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్‌లు నిర్వహించడం రెండూ అత్యంత ముఖ్యమైన అంశాలు" అని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, మహిళా శాసనసభ్యుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రాహత్కర్‌ను ఓం బిర్లా ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళా నాయకులలో కొత్త స్ఫూర్తిని నింపుతాయని, ప్రజాసేవలో వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా మహిళా ప్రజాప్రతినిధులు కొత్త విషయాలు నేర్చుకుని, తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

## 22ఏ పేరుతో సాగుతున్న భూదందా

### భూదందా వెనుక పొంగులేటి ఉన్నారు

### వేల కోట్లు కొల్లగొడుతున్న పొంగులేటి

### సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

### గన్‌పార్క్ వద్ద బీజేపీ తీవ్ర నిరసన

హైదరాబాద

రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం, బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి... రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా అనేది అమలు కావడం లేదని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషిద్ధ భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన భూములను నిలిపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములకు రక్షణ కల్పించి రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరారు. 22ఏ భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయడంతో పాటు ఆయన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టారు. రాబోయే శాసనసభ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు, పోలీస్ నోటిఫికేషన్లు, ధరణి, భూభారతి అక్రమాలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

## ఢిల్లీలో కుండపోత వర్షం

### జలమయమైన విమానాశ్రయం

### విమాన సేవలకు తీవ్ర అంతరాయం

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

### ప్రయాణికులతో వెళుతున్న వాహనం బోల్తా

### 12 మంది మృతి, పదుల సంఖ్యలో గాయాలు

బాఘ్‌పత్, ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బాఘ్‌పత్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ప్రయాణికులతో వెళుతున్న ఓ పికప్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ నుంచి 32 మంది ప్రయాణికులతో బదౌన్‌కు బయలుదేరిన పికప్ వాహనం,. సోమవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటల సమయంలో ఖేక్డా పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాగానే ప్రమాదానికి గురైంది. వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో బోల్తా పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖేక్డా, బాఘ్‌పత్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారని, ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మేల్కొనేలోపే వాహనం బోల్తా పడిందని క్షతగాత్రులు తెలిపారు. అయితే, వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని డ్రైవర్ పేర్కొంటున్నాడు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుల వివరాలను సేకరిస్తున్నామని, బాధితుల కుటుంబ సభ్యుల సమాచారం కోసం 9454417383 నంబర్‌లో సంప్రదించాలని బాఘ్‌పత్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగాల పేరుతో యూట్యూబర్ మోసం

### శంషాబాద్

### విమానాశ్రయంలో అరెస్ట్

హైదరాబాద్,

పముఖ యూట్యూబర్ నందనను శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు పెండింగ్‌లో ఉండటంతో విమానాశ్రయంలో ఆమెను గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. నందన, ఆమె భర్త కలిసి లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగానే ఆమెపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో సోమవారం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన నందనను ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించి, ఎయిర్‌పోర్ట్ పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని, కేసు విచారణ చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## హజ్-2027 యాత్రికులకు స్టేజ్-1 మెడికల్ స్క్రీనింగ్ విజయవంతం




**అర్జున సమాచారం చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి**

రామగుండం, సెప్టెంబర్ 19: రామగుండం నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లా పరిధికి చెందిన హజ్-2027 యాత్రికులకు స్టేజ్-1 మెడికల్ స్క్రీనింగ్ కార్యక్రమం రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యురాలు ఖాజా సనా ఆధ్వర్యంలో ఈ మెడికల్ స్క్రీనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యాత్రికులకు బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, హజ్ యాత్రకు ఆరోగ్యపరంగా అర్హులా కాదా అనే విషయాన్ని వైద్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొని యాత్రికులకు పరీక్షలు నిర్వహించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా ఖాజా సనా మాట్లాడుతూ, హజ్ యాత్రకు వెళ్లే భక్తుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, సౌదీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెడికల్ స్క్రీనింగ్ తప్పనిసరి అని తెలిపారు. యాత్రికులందరూ స్టేజ్-1 స్క్రీనింగ్ లో పాల్గొని వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. రానున్న స్టేజ్-2 ప్రక్రియకు సంబంధించిన వివరాలను త్వరలో తెలియజేస్తామని చెప్పారు. యాత్రికులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడంతో కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 19. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**



మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 19, 2026:ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విచారణలు పూర్తైన కేసులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైతే సెలవు రోజుల్లోనూ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ తహసీల్దార్‌తో కలిసి ముల్కల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి హామ్లెట్ సందర్శించి రీ-సర్వే ప్రక్రియ ప్రారంభంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పరిశీలించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వేకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సమన్వయంతో చేపట్టి, ప్రక్రియను సక్రమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## నవాబుపేటలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ మంథని సీఐ బి. స్వామి





**అర్జున్ సమాచారం । సెప్టెంబర్ 19/రామగిరి డెస్క్**

రామగిరి: ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకుంటున్నామని మంథని సీఐ బి. స్వామి తెలిపారు. శనివారం రామగిరి మండలం నవాబుపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మొత్తం 70 ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏస్ వాహనాన్ని తనిఖీ చేయగా, 13 వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పాటు నంబర్ ప్లేట్లు లేనట్లు గుర్తించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ బి. స్వామి మాట్లాడుతూ.. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా గ్రామాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలు లేదా అనుమానాస్పద ఘటనలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అదేవిధంగా సైబర్ క్రైమ్, పోక్సో చట్టం, డ్రగ్స్ దుర్వినియోగం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో రామ గిరి, ముత్తారం, మంథని ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, రవికుమార్, సందీప్తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బంధుత్వం, స్నేహం... జీవితానికి వెలకట్టలేని బలాలు!

**బంధం నిలవాలంటే నమ్మకం... స్నేహం నిలవాలంటే మనసు ముఖ్యం**



**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 19. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా:మనిషి జీవితంలో బంధుత్వం, స్నేహానికి ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆపదలో అండగా నిలిచే బంధువులు, కష్టసుఖాలను పంచుకునే స్నేహితులు జీవిత ప్రయాణంలో మనకు ధైర్యాన్ని ఇస్తారు. సంతోష సమయంలో మన ఆనందాన్ని పంచుకునే వారు, బాధలో మనకు తోడుగా నిలిచే వారు నిజమైన బంధాలకు ప్రతిరూపంగా నిలుస్తారు. బంధుత్వం రక్త సంబంధంతో ఏర్పడితే, స్నేహం మనసుల అనుబంధంతో ఏర్పడుతుంది. బంధుత్వంలో ప్రేమ, ఆప్యాయత, బాధ్యతలు ఉంటాయి. స్నేహంలో నమ్మకం, ఆత్మీయత, పరస్పర గౌరవం ప్రధానమైనవి. ఒకరి భావాలను మరొకరు అర్థం చేసుకోవడం వల్ల బంధాలు మరింత బలపడతాయి. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ తమ పనుల్లో నిమగ్నమైపోతున్న పరిస్థితుల్లో బంధువులను పలకరించడం, స్నేహితులను ఆప్యాయంగా కలవడం తగ్గిపోతోంది. ఇలాంటి సమయంలో మనసుకు దగ్గరైన వారితో కొంత సమయం గడపడం ఎంతో అవసరం. చిన్నపాటి పలకరింపు, ఆప్యాయమైన మాట, అవసరమైన సమయంలో అందించే సహాయం బంధాలను మరింత దృఢంగా మారుస్తాయి. డబ్బు, ఆస్తులు జీవితంలో కొంతకాలం మాత్రమే ఆనందాన్ని ఇవ్వగలవు. కానీ నమ్మకమైన బంధుత్వం, నిజమైన స్నేహం జీవితాంతం మనసుకు తోడుగా నిలుస్తాయి. అందుకే బంధాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

## రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి.

### ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి: వైద్యాధికారులు

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 19. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**





మంచిర్యాలజిల్లా : జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుంచి ఐబీ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రాణరక్షణ కల్పించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకొని ముందుకు రావాలని కోరారు. తలసేమియా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంచిర్యాల భారతీయ రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం పరిధిలో సుమారు 800 మంది తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులైన చిన్నారులకు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి రక్తం అవసరమవుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు, సింగరేణి సంస్థ, పోలీసుశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు విస్తృతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులైన చిన్నారులతో పాటు గర్భిణీలు, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన వారికి రక్తం ఎంతో కీలకమని తెలిపారు. రక్తాన్ని కర్మాగారాల్లో తయారు చేయలేమని, ఒక మనిషి స్వచ్ఛందంగా అందించే రక్తం మరో మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ అశోక్ ముంతా మాట్లాడుతూ ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ శ్రీధర్, జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు, భారతీయ రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి చందూర్ మహేందర్, తలసేమియా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంచు శంకరవర్మ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెంచిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం:

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 19. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్ మండలం :శెట్‌పల్లి, సెప్టెంబరు 19: శెట్‌పల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలోకి 40 మంది విద్యార్థులను చేర్పించడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు జి. పోశెట్టి, ఉపాధ్యాయులు రామ్మోహన్‌రావులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షిస్తూ, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ మాజీ సర్పంచ్ మేడి రవి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు మేడి తిరుపతి, గడ్డం మల్లన్న, వార్డు సభ్యులు జంబల మల్లేష్, మంతెన దేవేందర్, నక్క పోసు, పొట్లపల్లి స్వరూప, లక్కాకుల మల్లన్న పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి: డీసీపీ బి. రాంరెడ్డి

**పెద్దపల్లి , అర్జున్ సమాచారం డెస్క్ న్యూస్, సెప్టెంబర్ 19:**

వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీసీపీ బి. రాంరెడ్డి తెలిపారు. పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించి బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులు, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి. కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం ---ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సునీత కుంచాల



**పెద్దపల్లి , అర్జున్ సమాచారం డెస్క్ న్యూస్, సెప్టెంబర్ 19:**

బాలల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల భద్రతలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 'మిషన్ బాల సురక్ష -- శిక్షా, న్యాయ 2026'లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ అయిన ఉపాధ్యాయులకు నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్నరాణి, డీసీపీ బి. రాంరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయని తెలిపారు. బాలల హక్కులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం, విద్యార్థుల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA





# అనుకున్న సమయానికి కష్టమేనా?

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ వార్ డ్రామా 'ఫౌజీ' చిత్రాన్ని డిసెంబర్ 3న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజా పరిణామాలను గమనిస్తే ఈ ఏడాది 'ఫౌజీ' విడుదల అసాధ్యమనే టాక్ వినిపిస్తున్నది. బ్యాలెన్స్‌గా ఉన్న వర్క్ కారణంగా ఈ సినిమా డిసెంబర్ బరి నుంచి తప్పుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన రెండు భారీ యాక్షన్ ఘట్టాలను తెరకెక్కించాల్సి ఉంది. వీటికి 40రోజుల కాల్‌షీట్లు అవసరమని చెబుతున్నారు. దీనితో పాటు కొంత ప్యాచ్ వర్క్ కూడా మిగిలి ఉండటంతో మొత్తంగా 50రోజులకుపైగా షూటింగ్ అవసరం ఉంది.ఈ నేపథ్యంలో డిసెంబర్ 3న 'ఫౌజీ' రిలీజ్ కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న ఈ సినిమా ప్రేక్షకులముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అయితే ఇవి కేవలం ఊహాగానాలేనని, ముందస్తు ప్రకటించిన తేదీనే సినిమా విడుదలవుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ విషయంలో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.




# ది ఇంటర్న్ రీమేక్ కోసం..

అమెరికన్ కామెడీ డ్రామా 'ది ఇంటర్న్' హిందీ రీమేక్ కోసం గత ఐదేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమితాబ్‌బచ్చన్, దీపికా పడుకోన్ ప్రధాన పాత్రల్లో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు ప్రకటన కూడా వెలువడింది. అయితే అనివార్య కారణాల వల్ల ఈ సినిమా ఆగిపోయింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాను మరలా సెట్స్‌మీదకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. అమిత్‌శర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. 'పీకూ' తర్వాత అమితాబ్‌బచ్చన్-దీపికా పడుకోన్ కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. త్వరలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుందని సమాచారం. హాలీవుడ్ చిత్రాన్ని యథాతథంగా కాకుండా భారతీయ నేపథ్యానికి తగినట్లుగా మార్పులు చేయబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. స్వీయ నిర్మాణంలో దీపికా పడుకోన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నదని తెలిసింది. ఓ యువ వ్యాపారవేత్త ఫ్యాషన్ సంస్థను నడిపించే క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులు, అదే సంస్థలోకి 70 ఏళ్ల రిటైర్డ్ వ్యక్తి సీనియర్ ఇంటర్న్‌గా చేరడంతో వారిద్దరి మధ్య వృత్తిపరమైన స్నేహం, మానవ సంబంధాలు ప్రధానంగా 'ది ఇంటర్న్' చిత్రాన్ని తెరకెక్కించారు.

# తల్లీ కొడుకుల కథ

'ప్యారడైజ్' నా కెరీర్‌లోనే ప్రత్యేకం. నేను ఎక్కువ రోజులు షూటింగ్ చేసిన సినిమా ఇదే. అలాగే ఎక్కువ కష్టపడ్డ సినిమా కూడా ఇదే. ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతి అందించడానికి మేం ఎక్కడా రాజీ పడకుండా పనిచేశాం. ఈ యాక్షన్ డ్రామాను తప్పకుండా బిగ్ స్క్రీన్‌పై అంతా ఎంజాయ్ చేస్తారు. 'ప్యారడైజ్' లాంటి ఇంటెన్సిటీ, వరల్డ్ బిల్డింగ్, ఎనర్జీ, ఎమోషన్స్ ఉన్న యాక్షన్ సినిమా ఇప్పటివరకూ రాలేదు' అని అగ్ర కథానాయకుడు నాని అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. సుధాకర్ చెరుకూరి నిర్మాత.ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా బెంగళూరు ప్రెస్‌మీట్‌లో నాని మాట్లాడారు. ఇంకా చెబుతూ 'ఈ సినిమాలోని 'జడల్' లుక్ వెనుక ఒక మంచి ఉద్దేశం ఉన్నది. ఇది తల్లీకొడుకుల కథ. ఇది అన్నింటికంటే గొప్ప ఎమోషన్. ఇందులో తల్లీకొడుకు మధ్య ఉండే సంఘర్షణ కొత్తగా ఉంటుంది. కన్నడలో నా పాత్రకు దీక్షిత్ డబ్బింగ్ చెప్పాడు' అని నాని తెలిపారు.



# మార్మిక అంశాలతో హతః

"హతః' మాకు ప్రత్యేకమైన సినిమా. విడుదలకు ఇంకా 50రోజుల సమయం ఉన్నది. ఆడియన్‌ని ఆద్యంతం ఉత్కంఠకు గురిచేసే సినిమా 'హతః'. నటీనటుల నటన, సాంకేతిక నిపుణుల పనితనం.. ఇవన్నీ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి. ఇది నేను చూసి చెబుతున్నమాట. అన్ని ప్రాంతాలవారికీ నచ్చే సినిమా ఇది. దీపావళికి ఈ మూవీ ప్రేక్షకులకు బెస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నది' అని చిత్ర నిర్మాతల్లో ఒకరైన హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. వై.శివశంకరనాయుడుతో కలిసి ఆయన నిర్మిస్తున్న చిత్రం 'హతః'. అనుష్ గోరక్ దర్శకుడు. రెహమాన్, కుష్బు, తనూజ పుట్టుస్వామి, నమ్రిత ఎంపీ ప్రధాన పాత్రధారులు.నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం మాట్లాడారు. పరిధులు లేని కథలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన కథే ఇది' అని మరో నిర్మాత వై.శివశంకరనాయుడు పేర్కొన్నారు. మార్మిక అంశాలున్న థ్రిల్లర్ ఇదని, హారర్ కూడా ఉంటుందని, ఈ కథలో చాలా సీక్రెట్స్ ఉన్నాయని దర్శకుడు అనుష్ గోరక్ చెప్పారు.

# ప్రపంచాన్ని తలకిందులు చేయడానికి..

విలక్షణ నటుడు ఉపేంద్ర మరోసారి ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేయడానికి సిద్ధమయ్యారు. ఇంతకుముందెన్నడూ చూడని సరికొత్త అవతారంలో ఆయన కనిపించబోతున్నారు. 'జాంబీ రెడ్డి' సీక్వెల్‌లో ఆయన ఓ ఇంట్రెస్టింగ్ రోల్‌ని పోషించినట్లు మేకర్స్ వెల్లడించారు. 'జాంబీ రెడ్డి-2' చిత్రంలో తేజ సజ్జ కథానాయకుడిగా నటిస్తుండగా సుపర్ణ్ ఎస్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్‌వర్మ క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు.ఇందులో ఆయన భారీ చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ చేతిలో పొడవైన ఆయుధంతో కనిపిస్తున్నారు. 'ప్రపంచాన్ని తలకిందులు చేయడానికి సిద్ధం' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా 'జాంబీ రెడ్డి-2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు.





# రత్నాపూర్‌లో ఉపాధి గ్రామసభ



అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19 / రామగిరి డెస్క్

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం వీబీజీ రాంజీ ఉపాధి గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో 2027--28 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం పనులను గుర్తించారు.గ్రామంలో కందకాల తవ్వకం, సాక్ పిట్స్, ఫామ్ పాండ్స్‌తో పాటు ఇతర ఉపాధి హామీ పనులను గ్రామసభలో ప్రతిపాదించి గుర్తించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను చేపట్టి గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవళిక--ప్రశాంత్, మండల ఉపాధి ఏపీవో వరకొల్ల మౌనిక, టెక్నికల్ అసిస్టెంట్ మల్క అఖిల, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి--వెంకటేష్, కలవైన రవి, బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ, కండె లక్ష్మి--గట్టయ్య, కండె సాహితి--పోశం, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ కేబుల్‌తో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19 / ముత్తారం రిపోర్టర్

ముత్తారం మండలం ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోలార్ కేబుల్‌తో ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమీపంలోని ఓ రైతు తన పంట పొలానికి రక్షణగా సోలార్ కేబుల్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.అయితే ఈ సోలార్ కేబుల్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ఆనుకొని ఉండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలకు వచ్చిపోయే విద్యార్థులు, పరిసర ప్రాంతాల్లో ఆడుకునే చిన్నారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు అతి సమీపంలో ఏర్పాటు చేసిన సోలార్ కేబుల్‌ను వెంటనే తొలగించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి గ్రామస్తుల ఘన సన్మానం



అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19 / ముత్తారం రిపోర్టర్

ముత్తారం మండలం పోతారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా సత్తయ్య అందిస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నెత్తెట్ల శ్రావణ్, చేల్కల నరేందర్, తుదూరి రాజయ్య, గోనెల సంతు, ఊట్ల శ్రీను, ముస్కే అశోక్, నాంసాని సునీల్ కుమార్, ఉప్పు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాంసీ నూతన తహశీల్దార్‌గా డి. మధుసూధన్

తాంసీ: అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19 :


ఆదిలాబాద్ జిల్లా తాంసీ మండల నూతన తహశీల్దార్‌గా డి. మధుసూధన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూభారతి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఆయనను ఎస్ఐఆర్ పనుల నిమిత్తం ఎన్నికల కమిషన్ తాంసీ మండలానికి తహశీల్దార్ గా బదిలీ చేశారు..నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూధన్‌ను మండల రెవెన్యూ అధికారుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ (డీటీ) గణేశ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శకుంతల, జీపీఓలు పాల్గొన్నారు.



# ఆపరేటర్ లేక నిలిచిపోయిన భూభారతి సేవలు!

## భీమారం తహశీల్దార్ కార్యాలయంలో 20 రోజులుగా భూముల రిజిస్ట్రేషన్లు బంద్.. కొనుగోలుదారులు, విక్రయదారుల అవస్థలు

భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19:




భీమారం మండల తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి ఆపరేటర్ లేకపోవడంతో గత 20 రోజులుగా భూముల కొనుగోలు, అమ్మకాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. భూభారతి ఆపరేటర్ అందుబాటులో లేకపోవడంతో స్లాట్ బుకింగ్ చేసుకున్నప్పటికీ రిజిస్ట్రేషన్లు పూర్తికాకపోవడంతో భూముల కొనుగోలుదారులు, విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో పనిచేసిన కాంట్రాక్ట్ ఆపరేటర్లను తొలగించి, జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి శాశ్వత ప్రాతిపదికన భూభారతి ఆపరేటర్లుగా నియమించినట్లు తెలిసింది. ఈ క్రమంలో భీమారం మండలానికి నియమితులైన మంచిర్యాల ఆర్‌డిఓ ఆఫీసు లో పనిచేసిన ఆపరేటర్ ని భీమారం కి అటాచ్ చేశారు. అయినప్పటికి ఇక్కడి భూభారతి ఆపరేటర్ కొన్ని రోజుల పాటు విధులు నిర్వహించి, ఆకస్మాత్తుగా విధులకు దూరమయ్యారు. దీంతో మండలంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.ఇప్పటికే రిజిస్ట్రేషన్ కోసం స్లాట్లు బుక్ చేసుకున్న పలువురు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిజిస్ట్రేషన్లు ఎప్పుడు పూర్తవుతాయో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన పనులు నిలిచిపోవడంతో కొనుగోలుదారులు, విక్రయదారులు ఇబ్బందులు పడుతున్నారు. భీమారం మండలంలో నిలిచిపోయిన భూభారతి సేవలను వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి తహశీల్దార్ కార్యాలయంలో శాశ్వత భూభారతి ఆపరేటర్‌ను త్వరితగతిన నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న భూముల రిజిస్ట్రేషన్లను త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనుల్లో జాప్యం

## సమస్యలపై అధికారులను నిలదీసిన సభ్యులు

## పొంతనలేని సమాధానాలపై ఆగ్రహం

అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19 / ముత్తారం రిపోర్టర్





మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించే సర్వసభ్య సమావేశాల్లో సమస్యలపై చర్చిస్తున్నప్పటికీ పరిష్కారం లభించడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ పలు శాఖల అధికారులను సభ్యులు నిలదీశారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో సమావేశంలో వాగ్వాద వాతావరణం నెలకొంది.శనివారం ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారంపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపని సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు.

### రైతులకు అవగాహన కల్పించాలి

వ్యవసాయ శాఖ అధికారులు సన్న రకాల వరి విత్తనాలపై ముందస్తుగా తగిన అవగాహన కల్పించకపోవడంతో రైతులు వివిధ రకాల సన్న రకాల పంటలను సాగు చేశారని సభ్యులు తెలిపారు. ప్రస్తుతం పంట వివరాల నమోదుకు అవకాశం కల్పించాలని కోరారు. రైతుల ఈ-కేవైసీ కోసం రైతువేదిక కేంద్రాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉంటారని అధికారులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కొత్తగా పట్టాదారు పాస్‌బుక్కులు పొందిన రైతులకు రైతుబీమా వర్తించేలా ప్రభుత్వం బీమా పాలసీని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు.

### ఏఈ టీచర్‌ను కేటాయించాలి

అడవి శ్రీరాంపూర్ గ్రామంలో విద్యాబోధన బాగా కొనసాగుతోందని, ఇది మంథని నియోజకవర్గానికి గర్వకారణమని సభ్యులు పేర్కొన్నారు. విద్యార్థులకు ఏఐ టెక్నాలజీపై బోధించేందుకు ప్రత్యేకంగా ఉపాధ్యాయుడిని కేటాయించాలని కోరారు.

### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

మండలంలో నాలుగు ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకురాగా, త్వరలోనే ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే అడవి శ్రీరాంపూర్‌లో చాలా ఏళ్లుగా కొనసాగుతున్న హోమియోపతి వైద్యశాలలో ప్రస్తుతం వైద్యుడు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. వెంటనే రెగ్యులర్ వైద్యుడిని నియమించాలని కోరారు.

### అంగన్‌వాడీ భవనాల నిర్మాణంపై నిలదీత

అంగన్‌వాడీ భవనాల నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని సభ్యులు ఆరోపించారు. గ్రామపంచాయతీల నుంచి తీర్మానాల కాపీలు అందజేసినప్పటికీ పనుల జాబితాలో వాటిని ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. దీనిపై సంబంధిత పంచాయతీరాజ్ ఏఈ సమాధానం ఇస్తూ ఒకసారి మాస్టర్ పేమెంట్లలో జాప్యం జరుగుతోందని, మరోసారి సాంకేతిక సమస్య ఉందని, వర్క్ ఆర్డర్లు పూర్తికాలేదని చెప్పడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### విద్యుత్ సమస్యలపై ఆగ్రహం

మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని సభ్యులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారి ఇచ్చిన సమాధానంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు గైర్హాజరు కావడంపైనా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ శాఖ పరిధిలోని పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.సమావేశానికి గైర్హాజరైన అధికారుల వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని, వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల ప్రత్యేక అధికారి రవీందర్ తెలిపారు.ఈ సమావేశంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, ముత్తారం ఎంపీడీవో మనోజ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి. వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

# కుంటల బాట అభివృద్ధితో రైతులకు ఊరట

## సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్‌కు రైతుల కృతజ్ఞతలు

అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19 / ముత్తారం రిపోర్టర్

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పరిధిలోని కుంటల బాటలో ముళ్లపొదలను తొలగించి, రైతుల రాకపోకలకు అనువుగా రహదారిని అభివృద్ధి చేయించిన గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ పనుల కోసం రైతులు నిత్యం వినియోగించే ఈ బాటను బొంతలమాటు, బుచ్చయ్య కుంట, నీళ్ల కుంట, మసుల్దార్ కుంట మీదుగా తురక దేవుని దర్గా వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర శుభ్రపరిచి రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులతో పాటు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాల రాకపోకలకు సౌకర్యం కలిగిందని రైతులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కుంటల బాట అభివృద్ధి పనులతో తమకు ఎంతో ప్రయోజనం కలిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.





# గడువులోగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ

భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 19:

మంచిర్యాల డిప్యూటీ కలెక్టర్(చెన్నూర్ నియోజక వర్గ ఈఆర్ఓ) చంద్రకళ భీమారం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి ఎస్ఐఆర్ పనుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో తహశీల్దార్ సదానందం , నాయబ్ తహశీల్దార్ అంజమ్మ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.